
# బేరం




ఎస్. వివేకానంద

యాదమ్మ అంటే తెలీకపోయినా గయ్యాళి యాదమ్మ అంటే చాలు, కాన్పుల ఆసుపత్రిలో ఠక్కున ఫలానా అని చెప్పేస్తారు.

ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో యాదమ్మ పాతికేళ్లగా స్వీపరు ఉద్యోగం చేస్తోంది.

యాదమ్మను ఇద్దరాడపిల్లల తల్లిని చేసి, అకస్మాత్తుగా రోడ్ ఆక్సిడెంట్‌కు గురై కన్ను మూశాడు.

సర్వకాల సర్వావస్థలలోనూ 'పాన్' నమిలే ఆమె నోరు మిట్ట మధ్యాహ్నం సూర్యబింబంలాగ ఎర్రగా వుంటుంది. స్నానం రోజూ చెయ్యదో ఏమో ఆమె దగ్గరకొస్తే చాలు, గుప్పుమని దుర్గంధం వస్తుంది. బూతులు తప్ప ఆమె నోటి వెంట మరో మంచి మాట రాదు. చింపిరి తల, మసిబారిన గొగ్గిపళ్లు, చూపులకు రామాయణంలో తాటకి లాగా వుంటుంది.

తమలపాకులు నోట్లో కుక్కుకుంటూ, మధ్యమధ్య పుగాకు కాడలు కొరుక్కుంటూ, తెల్ల సున్నపు డబ్బా బొడ్లోంచి తీసి నాలుక మీద రాసుకుంటూ, ఎక్కడ పడితే అక్కడ వుమ్మేస్తూ, పచార్లు చేస్తూంటుంది. ఆమె నోటికి అసుపత్రిలో స్టాఫంతా భయ పడతారు.

తోటివారికి మస్కా కొట్టి, రోజుకి పాతిక చాయ్‌లు ఓసీగా లాగిస్తూంటుంది.

తన కడుపున పుట్టిన ఇద్దరు ఆడపిల్లల బతుకులు తనలా బుగ్గి పాలు కాకూడదని వారిని కాన్వెంట్లో చేర్పించింది. వాళ్ల యూనిఫారాలకని, ఫీజులకని, పుస్తకాలకనీ, ఆటో ఖర్చుకనీ బోలెడంత ఖర్చవుతుంది. నెలకొచ్చే జీతం ఏ మూలకి అనిపిస్తుంది.

సీనియారిటీ ప్రకారం యాదమ్మకి స్వీపరు ఉద్యోగం లోంచి 'ఆయమ్మ'గా ప్రమోషన్ వచ్చింది. ప్రమోషనొచ్చిన తర్వాత ఆమెలో చాలా మార్పు వచ్చింది. ఓసీగా చాయ్‌లు తాగడం మానేసింది. పాన్ నమలటం నిలిపేసింది. అప్పటివరకు చేతిన వున్న చీపురు కట్టని దూరంగా విసిరేసింది. స్నానం చేసి, తల దువ్వుకుని, మంచి చీరెలు కడుతోంది. కాపురం పూరింట్లోంచి పెంకుటింట్లోకి 'షిఫ్ట్' అయింది.

యాదమ్మకి జీతమూ పెరిగింది. బూతులు తిట్టటానికి 'ఫుల్ స్టాప్' పెట్టింది. అందరితో నవ్వుతూ మాట్లాడటం నేర్చుకుంది.

లేబర్ రూమ్ ఇన్చార్జి యాదమ్మ. గర్భిణులు ఎడ్మిట్ అయితే ఆయమ్మే పురుడు పోయాలి, పుట్టిన బిడ్డ బొడ్డు కోయాలి. ఇంకా ఆ పనీ, ఈ పనీ చేయాలి.

జీతం పెరిగిందన్నమాటే గాని, కుటుంబం అవసరాలకు చాలటంలేదు. పిల్లల అవసరాలు పెరుగుతున్నాయ్. ఖర్చులు మితిమీరుతున్నాయ్ ఇద్దర్నీ ఓ అయ్య చేతిలో పెట్టాలంటే బోలెడంత డబ్బు కావాలి. ఎంతో దాచుకుంటే గానీ కూతుళ్లను కాపురానికి పంపలేదు. అమ్మో! తల్చుకుంటేనే భయమేస్తోంది యాదమ్మకి.

రేపనే రోజుకి భవిష్యావసరాలకు ఏమీ మిగల్చుకోలేకపోతోంది. చేతులు కాలేక ఆకులు పట్టుకుని ప్రయోజనం వుండదనిపించింది. దీపం వుండగానే ఇల్లు దిద్దుకోవటం మంచిదనే నిర్ణయానికొచ్చింది. సర్వీసులో వుండగానే నాలుగు డబ్బులు ఏదో విధంగా వెనకేయాలి. ఆ తర్వాత ఎవరూ తన ముఖం చూడరు. తనను ఆదుకోరు. అప్పుడు చింతించి ప్రయోజనం వుండదు.

తన రేపటి అవసరాల కోసం తానేం చేయాలి? తీవ్రంగా ఆలోచించింది యాదమ్మ. తాను చేతులు ముడుచుక్కూర్చుంటే లాభం లేదు. తన కళ్ల ముందే డాక్టర్లు వందలూ, వేలూ, పేషెంట్ల దగ్గర గుంజటం జరుగుతోంది. తాను మాత్రం ఎందుకు మడికట్టుకు కూర్చోవాలి? పసందైన ఆలోచన యాదమ్మ బుర్రలో తళుక్కుమంది.

ఒకప్పుడు ఆసుపత్రి కాన్పుకొచ్చే గర్భిణులతో కిటకిటలాడుతూండేది. ఇప్పుడో కుటుంబనియంత్రణ అమలులోకొచ్చేక కాన్పుకొచ్చే ఆడవాళ్ల సంఖ్య తగ్గినట్టన్పించింది యాదమ్మకి. ఇదివరకటంత రద్దీ ఇప్పుడు లేదు.

రూపాయికీ, రెండుకూ చేతులు చాపితే 'లేకి'గా వుంటుందనిపించింది. అనవసరంగా 'బాడ్ నేమ్' కావటం తప్ప ప్రయోజ

నం ఆశించినంత వుండకపోవచ్చు.

వ్రతం చెడ్డా ఫలితం దక్కాలంటే, కాన్పు జరిగేక మగబిడ్డ పుడితే అయిదు వందలు, ఆడపిల్లయితే మూడు వందలు పురిటి ఖర్చు కింద వసూలు చేయటం సమంజసంగా తోచింది. లేకపోతే పిట్టిన బిడ్డ బొడ్డు కొయ్యనంటూ అడ్డం తిరిగితే, చచ్చినట్టు వాళ్లే ఇస్తారు. ఇది లంచమెందుకౌతుంది? 'లేబర్' పని చేసినందుకు 'నజరానా' అవుతుంది గానీ అనేసి, తనను తాను సమర్థించుకుంది యాదమ్మ.

ఆలోచన తట్టిన క్షణం నుంచే కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకున్న యాదమ్మ కాన్పుకై ఆసుపత్రికొచ్చే స్త్రీల వెంటవచ్చే బంధువులతో బేరసారాలు మొదలుపెట్టి, డబ్బు గుంజటానికి రంగం సిద్ధం చేసుకుంది.

యాదమ్మ నోటికి దడిచో, శాపనార్థాలు తినటం దేనికి లెమ్మనో, భరించలేకనో, డబ్బిచ్చే వొప్పందానికి ఒప్పుకోక తప్పటం లేదు.

అందరూ అడిగినంత ఇచ్చినా ఇవ్వకపోయినా, చాలా మంది యాదమ్మ చేయి తడుపుతున్నారు. కొందరు ఎందుకివ్వాలని ఎదురు మాట్లాడుతున్నారు. మరి కొంత మంది హాస్పిటల్ సూపరెంటెంట్‌కి ఫిర్యాదు చేస్తామని బెదిరింపు వ్యవహారానికి దిగుతున్నారు.

యాదమ్మ దేశముదురు. బెదిరింపులకు లొంగే ఘటం కాదు. కాన్పు కోసం ఎడ్మిట్ చేసుకునేదే లేదని ఎదురుతిరిగేది. పుట్టిన బిడ్డ బొడ్డు కోయనంటూ భీష్మించేది. అదిరించి బెదిరించి, తాను నిర్ణయించుకున్న 'శ్లాబ్' రేటు ప్రకారం డబ్బు గుంజుకుంటూనే వుంది.

కాన్పు చేసే ప్రతిసారీ మగబిడ్డనే పుట్టించమని దేవుడిని వేడుకునేది. తనకు తాంబూలం ఎక్కువగా గిడుతుందనే వుద్దేశంతో! కానీ ఒక్కో నెలలో అదేం పాపఖర్మమో గానీ, అందరూ ఆడపిల్లలనే కనటం చూచి ఖిన్నురాలయ్యేది.

గేటు దగ్గర ఆటో దిగుతున్న గర్భిణిని చూసి, పంచలో ఖాళీగా ఈగలు తోలుకుంటూ కూర్చున్న యాదమ్మ, పరుగుపరుగున ఆటో వద్దకెళ్లి వాలింది.

'ఉండమ్మా! నువ్విక్కడే వుండు, ఈ పరిస్థితిలో నడవకూడదు. నేనెళ్లి చక్రాల కుర్చీ తెత్తాను! అవునూ నీ వెంబటి మగాళ్లెవరూ రానేదా?' పరామర్శించింది యాదమ్మ, ఆ ఆడకూతుర్ని.

'అదుగో, నా మొగుడు సైకిలు మీద వచ్చిండు. స్టాండులో సైకిలు పెట్టి వస్తా వున్నాడు' బదులిచ్చింది గర్భిణి.

యాదమ్మ ఆ మగమనిషిని చూచి 'నీ పెళ్లామంటగా ఈ మడిసి! మొదటి కాన్పా?' అంటూ కుశల మడిగింది.

'నువ్వెవరు?' ఎదురు ప్రశ్న వేశాడు.

'నేనా? నీకు తెల్దా? పాతికేళ్ల నుంచీ ఈడనే పన్జేస్తుండా. పురుడు నేనే పోసేది. ఆయమ్మని. ఏంది కత? సేతులూపుకుంటూ వచ్చినట్టున్నావ్. పురుడు పోయాలంటే కరుసవుద్ది' తన ధోరణిలో అంది.

'ఎంతేంది?'

కాన్పు చేసే ప్రతిసారీ మగబిడ్డనే పుట్టించమని దేవుడిని వేడుకునేది. తనకు తాంబూలం ఎక్కువగా గిడుతుందనే వుద్దేశంతో! కానీ ఒక్కో నెలలో అదేం పాపఖర్మమో గానీ, అందరూ ఆడపిల్లలనే కనటం చూచి ఖిన్నురాలయ్యేది. గేటు దగ్గర ఆటో దిగుతున్న గర్భిణిని చూసి, పంచలో ఖాళీగా ఈగలు తోలుకుంటూ కూర్చున్న యాదమ్మ, పరుగుపరుగున ఆటో వద్దకెళ్లి వాలింది. 'ఉండమ్మా! నువ్విక్కడే వుండు, ఈ పరిస్థితిలో నడవకూడదు. నేనెళ్లి చక్రాల కుర్చీ తెత్తాను! అవునూ నీ వెంబటి మగాళ్లెవరూ రానేదా?' పరామర్శించింది యాదమ్మ, ఆ ఆడకూతుర్ని.

'డాకటర్లకి మామూలియ్యాలి గదా? ఆళ్లతో పాటే నాకూ. ఎండగా వుంది, మీ ఇద్దరూ ఈడే వుండండి. చక్రాల బండి తెచ్చి నీ పెళ్లాన్ని వార్డులోకి తీసుకెడతా! నువ్వీ లోపు కేసు ఎడ్మిట్ చేయించుకునే కాగితం రాయించుకుని డాకటేరుతో మాట్లాడుకో' అని చెప్పి, యాదమ్మ వీల్ ఛైర్‌కోసం వెళ్లింది.

మగమనిషి బుర్ర గోక్కున్నాడు.

'వెనకాడమాకయ్యా! కానుపు కర్చు కోసం బాధపడకూడదు. ఎంతో కొంత ఆళ్లకి ముట్టచెప్పు! నువ్వు మొండికేస్తే మధ్యలో నా ప్రాణం పోద్ది' మొగుడికి నచ్చచెప్పిందామె.

'సర్లే! ఆయమ్మ బండి తెచ్చే దాకా నువ్వట్టా చెట్టు నీడన వుండు. నేనట్టా లోపలి కెళ్లి కాగితాలు రాపించుకొస్తా!' మగమనిషి ఆసుపత్రిలోకి దారితీశాడు.

బండి తోసుకుంటూ యాదమ్మ వచ్చి, కడుపుతో వున్న ఆడమనిషిని కూర్చోబెట్టి తోసుకుంటూ వెళ్లింది.

కౌంటర్ దగ్గరకెడితే బెడ్ ఖాళీ లేదన్నారు. ఎడ్మిషన్ జరగదన్నారు.

ఆ మగమనిషి ఇక నోరు విప్పకపోతే లాభం లేదని, తానెవరో చెప్పాడు. ఐడెంటిటీ కార్డు చూపించాడు.

'మరేందండీ, ఫలానా అని చెప్పకపోతే? నేను లోపలికెళ్లి డాక్టర్‌గారితో ఎడ్మిషన్ విషయం మాట్లాడి వస్తాను' అంటూ, కౌంటర్లో క్లార్క్ లోపలికి వెళ్లాడు.

లేబర్ రూమ్‌లోకి తీసుకెళ్లి బెడ్ మీద పడుకోపెట్టిన తర్వాత, తన కెంత ఇవ్వాల్సిందీ చెప్పి గర్భిణీతో బేరం పెట్టింది యాదమ్మ.

'నా మొగుడితో సెప్పాలే! నీకు అడిగినంత ఇస్తాడు సరేనా నాకే కష్టం రాకుండా మాత్రం చూడు' అంటూ యాదమ్మకి నచ్చచెప్పింది.

ఓ అర్ధగంట తర్వాత ఎడ్మిషన్ కాగితాలు చేత్తో పట్టుకుని, లేబర్ రూమ్ వద్దకి వచ్చాడు.

'ఓ మగాయనా, నీ పేరేందో? నీ పెళ్లాం ప్రసవించిందయ్యా, ఆడపిల్ల పుట్టింది. ఇప్పుడే బొడ్డు కోసి వస్తూండా. సంతోషమేనా?' లేబర్ రూమ్ గుమ్మంలో ఎదురై, చెప్పింది యాదమ్మ.

'ఆ...డ...పి...ల్లా?' నాలుక చప్పరించి దిగాలుపడ్డాడు.

'ఇంతకూ నీ పేరేంది?' యాదమ్మ దబాయించింది.

'వీరారెడ్డి.'

'ఆడపిల్ల పుట్టిందంటే ముఖం నల్లంగ పెట్టావేంది? ఆడపిల్లంటే లచ్చిమీదేవితో సమానం వీరారెడ్డి గోరూ' ఎక్కేసింది యాదమ్మ.

'ఇది మూడో కాన్పు. ఈ సారైనా మగపిల్లాడు పుడతాడేమోనని ఆశపడ్డాను' అక్కడున్న లాంగ్ బెంచీ మీద కూలబడ్డాడు.

'అద్సరే, పురుడు పోసి బొడ్డు కోసినందుకు 'ఈనామ్' ఇయ్యవా ఏంది?' నోరు తెరిచి అడిగింది.

వీరారెడ్డిలో కోపం కట్టలు తెంచుకుంది. ఆడపిల్ల పుట్టినందుకు ఒక వేపు బాధపడిపోతూంటే మరో వేపు యాదమ్మ వేధింపాకటి!



# టార్గెట్

"అస్, బుస్" అనుకుంటూ, హడావుడిగా బయలుదేరింది పూజ. వాచ్ చూసింది, తొమ్మిదికి ఐదు నిముషాలు వుంది.

"అంటే బస్సు రావటానికి ఇంకా టైం వుంది" అనుకుంది.

కానీ ఆమెకేం తెలుసు బస్సు అప్పటికే వెళ్లిపోయిందని! సరే, ఇక అలా రోడ్డు మీదకి వెళదాం అనుకుంటూ, బయలుదేరింది పరుగులాంటి నడకతో!

"హమ్మయ్యా! లేడీస్ స్పెషల్ దొరికింది కానీ, ఇది కూడా ఫుల్లే. సీటు లేదు. పోనీలే భారమంతా ఎవరి మీదైనా పడేసి హాయిగా కూర్చోవచ్చు" అనుకుంది.

ఇంకేంటి, గాల్లో తేలినట్టుందే, ఒళ్లు తూలినట్టుందే అన్నట్టు బయలుదేరింది బస్సు.

"అబ్బా! కాలు!"

"ఏమయ్యింది మేడమ్? సారీ!"

"ఇడియట్! కావాలని కాలు తొక్కి సారీ చెప్తున్నాడు! లేడీస్ స్పెషల్ కదా అని ఈ బస్సు ఎక్కితే ఆడవాళ్ల మధ్యన పండగ చేసుకుంటున్నాడు!" అని తిట్టుకుంది పూజ.

"వినండి, వినండి ఉల్లాసంగా... ఉత్సాహంగా... అంటూ ఈ రేడియో గోల ఒకటి మధ్యలో!"

మొత్తానికి తీరానికి చేరింది నావ అన్నట్టు ఆఫీసుకు తీసుకువచ్చింది బస్సు.

ఇక ఆఫీసులో, "నాకేమీ సంజాయిషీలు చెప్పనక్కర్లేదు... ఈ నెలలో నీ జీతం కట్ కట్!" అంటూ మేనేజర్ గొడవ. లేటుగా వచ్చానుగా, అందుకని!

"ఎప్పుడూ వుండే గొడవేగా, పోనీలే. షరా మామూలే" అనుకుంది మనస్సులో.

కాలింగ్ మొదలైంది. "లోన్స్, కార్డ్స్ అమ్ముకుంటాం" అంటూ ఫోన్లు మొదలుపెట్టారు ఆఫీసులోని వారందరూ!

అంతా వట్టిదే. మొదట్లో రెండు మూడు కాల్స్ సిన్సియర్గా చేస్తారు. తర్వాత అన్నీ పర్సనల్ కాల్సే! మన వాళ్లందరి క్షేమసమాచారాలు తెలుసుకోవటమే! ఇక మగవాళ్ల సంగతి సరే సరి! గర్ల్ ఫ్రెండుతో కాలక్షేపం కబుర్లు. మహిళలకేమో శ్రీవారితో ముచ్చట్లు!

సాయంత్రం అయ్యింది. "టార్గెట్ టార్గెట్!" అంటూ చెవి కోసిన మేకలా అరుస్తున్నాడు టీమ్ లీడర్.

"ఈ రోజు టార్గెట్ అవకపోతే ఇంటికి పంపించడట. ఇతనిదో బాధ! ఏదో అతనింట్లో దొంగతనం చేసినట్లుగా, ముద్దాయిలా నిలదీస్తున్నాడు."

మొత్తానికి అతని కంట్లో కారం కొట్టి బయటపడ్డాను.

"ఏం ట్రాఫిక్లు బాబోయ్, ఇదొక నైమిశారణ్యంలా వుంది. ఇక్కడి నుంచి తప్పించుకోవాలంటే చాలా ఓపిక కావాలి. కొందరైతే నిద్ర పోయారు. మరి కొందరు ఎఫ్ఎమ్లు వింటున్నారు. ఎవరితోనూ సంబంధం లేనట్టు మొత్తానికి బస్సులన్నీ నత్తల్లా నడుస్తున్నాయి.

"మమ్మీ!" అంటూ, పింకీ ఎదురొచ్చింది.

"హాయ్ బేటా!" అంటూ దగ్గరగా తీసుకుంది.

ఆత్రంగా ఎడారిలో నీటి కోసం వెతికే జింక పిల్లలా, "చూడమ్మా, ఒకటే సతాయించింది పొద్దుణ్నించి నీ కూతురు!" అంటూ ఫిర్యాదు చేస్తూ, కోడలి బ్యాగుకేసి చూసింది, అత్తగారు. ఆమె అభిప్రాయం, తన కోసం ఏమైనా తెచ్చిందేమో కోడలని.

"మీకే అత్తయ్యా, తీసుకోండి!" అంటూ అరటిపళ్లు చేతిలో పెడుతూ, పడక గదికి నడిచింది పూజ. "నువ్వొక్కదానివే తక్కువున్నావు, ఫిర్యాదులకు!" అనుకుంది మనస్సులోనే.

ఉదయం లేచినప్పటి నుంచి రాత్రి పడుకునే వరకూ ప్రతి వొక్కరితోనూ ఛాలెంజింగ్గా సాగే ఈ జీవితమే ఒక టార్గెట్ కదా! అనుకుంటూ మంచం మీద తన శరీరాన్ని వాల్చింది పూజ.

- వారణాసి సరోజ

---

మనిషి బుర్రగోక్కుంటూ విసుగు ప్రదర్శించాడు.

'ఆడపిల్లకైతే రేటు తక్కువవేలే. ఎంత? రెండొందలే! నీ అదృష్టం బావుండి నీ పెళ్లాం ఆడపిల్లను కన్నది. అదే నీకు మగబిడ్డ పుట్టి వుంటే మూడొందలు గుంజేదాన్ని! ఆ...ఆ... తొరగా ఇచ్చెయ్! నే వెళ్లాల. అవతల బోలెడు పనుంది.' యాదమ్మ తొందర చేసింది.

'ఏందమ్మా ఇచ్చేది?' కస్సుమన్నాడు వీరారెడ్డి.

'కసురుకుంటావేంది? ఇది దరమాసుపత్రిరే అయినా, ఈడ పనులు ఊరికే అయిపోవు. పెతిదానికీ ఓ రేటంటూ వుంది. నీకు తెల్దా? డాటరమ్మ దగ్గర్నుంచి, సీపరు దాకా ఇక్కడి కొచ్చే వోరు సెయ్యి తడపాల్సిందే నీకు తెలవదేమో?! అవున్లే నీ భార్యకిదే తొలి కాన్పు కదా లోగడ వచ్చి వుంటే తెలిసివుండేది. ఊc కానీ జేబులో చెయ్ పెట్టు! తొరగా!' దబాయించినట్టు మాట్లాడిన యాదమ్మ, తలపక్కకు తిప్పి తుపుక్కున నోట్లో తమ్మ వుమ్మేసింది.

'నోరుముయ్యసె! ఏంది? తెగ లొడలొడ వాగుతున్నావ్! నా కాడ నీకు మామూలా? పోలీసోడితో పరాచికాలాడితే ఏమవుద్దో తెలుసా? లాకెళ్లి లాకప్లో పడేస్తా! కటకటాలే గతి! నాకాడ పిచ్చి వేసాలెయ్యమాక!' గుడ్లురిమి కస్సుమన్నాడు వీరారెడ్డి.

వీరారెడ్డి పోలీసోడన్న విషయం విన్న మరుక్షణం, యాదమ్మ వొంటికి చెమట పట్టినట్టయింది. మనిషిలో భయం, వణుకు మొదలైనయ్. 'వామ్మో! పోయిపోయి పోలీసోడితో పెట్టుకున్నానేంది?' గొణుక్కుంది మనసులోనే యాదమ్మ.

మారుమాట్లాడలేక కుక్కిన పేనులాగ వుండిపోయింది.

'ఇట్టాంటి సచ్చినోళ్ల పెళ్లాలు పురుడు పోసుకోవటానికి దరమాసుపత్రికొస్తే, నా వంటిదాని నోట్లో దుమ్మే! మామూళ్లు వాళ్లు నూకటమే గాని, మావంటోళ్లకి ఇచ్చి సావరు' మనసులో తిట్టుకుంటూ, మెటికలు విరుస్తూ, బుద్ధితక్కువై పోలీసోడి బేరం తగిలినందుకు మరోసారి తుపుక్కున వుమ్మేసి, తలొంచుకుని అక్కడ్నించి కదిలి ఆస్పత్రిలోకి వెళ్లింది యాదమ్మ.